క్లుప్తంగా

నేడు రక్తదాన శిబిరం

హన్మకొండ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని నక్కలగుట్టలోని ఎస్ఈ కార్యాలయం ఆవరణలోని స్పోర్ట్స్ హాల్‌లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు (సోమవారం) రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు ఎ.ఆనందం తెలిపారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు రక్తదానం చేయాలని వారు కోరారు.

జాతీయస్థాయి కరాటేలో విద్యార్థినికి రజతం



కాజీపేట రూరల్ : ఫాతిమానగర్ మాంట్‌ఫోర్టు పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థిని శ్రావ్యశ్రీ జాతీయస్థాయి కరాటే పోటీలో రజత పతకం సాధించినట్లు ఆదివారం స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ గోపు విన్సెంట్‌రెడ్డి తెలిపారు. మణిపూర్‌లో ఇటీవల 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో నిర్వహించిన కరాటే పోటిలో అండర్-14 విభాగంలో ఏడో తరగతి చదువుతున్న దండేరి శ్రావ్యశ్రీ రజత పతకాన్ని కైవసం చేసుకుందని ఈ సందర్భంగా విద్యార్థినిని పూలమాలు, మెడల్స్‌తో సత్కరించినట్లు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ఖిలా వరంగల్: మధ్య, పడమరకోటలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రజల అభ్యర్థన మేరకు ఆదివారం స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ స్పందించారు. తాగునీటి సమస్య లేకుండా పలుకాలనీల్లో చేతిబోర్లను పరిశీలించారు. మూలన పడిన బోర్లను పరిశీలించి బల్దియా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఉదయాన్నే కోటకు చేరుకుని సిబ్బంది బోరుకు మరమ్మతులు చేసి మోటార్‌ను బిగించి పలు కాలనీలకు నీటి సరఫరా చేశారు. కార్యక్రమంలో బైరబోయిన దామోదర్, గజ్జెల శ్యామ్, రవీందర్, సారంగపాణి, పాల్గొన్నారు

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం



ఖిలా వరంగల్ : ఇటీవల వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపాధ్యక్షుడు మైదం జయపాల్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎన్నికైన నలిగంటి శివకుమార్‌ను ఆదివారం పడమరకోట జంక్షన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ దామోదర్ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. రవియాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

హసన్‌పర్తి: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఖచ్చితంగా అమలు చేయాలని సీపీఎం నాయకుడు పుల్లా అశోక్ డిమాండ్ చేశారు. 65వ డివిజన్ చింతగట్టు సుభాష్‌నగర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దామెర గట్టయ్య, సాంబ, వంశీ, సంపత్, అనిత, రమ,రాధా, బుజ్జమ్మ పాల్గొన్నారు.

మనుస్మృతి అమలుకు కుట్ర

హసన్‌పర్తి : భారత రాజ్యాంగాన్ని తొలగించి దాని స్థానంలో మనుస్మృతి ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మండల ఇన్‌చార్జ్ మండల సరళ అన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్‌లో భాగంగా ఆదివారం అన్నాసాగరం, మడిపల్లి, జయగిరి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజుల స్వామి ఆలయ కమిటీ

వరంగల్ : వరంగల్ శ్రీగోవిందరాజుల స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలో సభ్యులుగా మారిపెల్లి సంజీవరావు, యేట సత్యనారాయణ, దౌడు నాగరాజు, గూడ శారదా, గుళ్లపల్లి రామకృష్ణలతో పాటు ఎక్స్ ఆఫిషియో సభ్యుడిగా సీనియర్ అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామిని నియమించారు. ఈ కమిటీలోని కొంత మంది సభ్యులపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వేగానికి కళ్లెం పడేనా..?

- ప్రాణాలు తీస్తున్న రేగడి టిప్పర్లు
- అతివేగం..నిర్లక్ష్యపు డ్రైవింగ్
- భయాందోళనలో వాహనచోదకులు



హంటర్ రోడ్డులో వాహనచోదకుడిని ఢీకొట్టిన టిప్పర్ వద్ద జనం



టిప్పర్ ఢీకొట్టడంతో ధ్వంసమైన ద్విచక్ర వాహనం

ఖిలావరంగల్ : వరంగల్ హంటర్‌రోడ్డు రహదారులపై రేగడి తరలింపు ఎక్కువగా సాగుతోంది. ఆయా రహదారిపై రాత్రింబవళ్లు తేడా లేకుండా వాయువేగంగా రాకపోకలు వందల సంఖ్యల్లో టిప్పర్లు సాగిస్తున్నాయి. టిప్పర్లలో రేగడి ఎక్కువ ట్రిప్పులు చేయాలని యజమానులు సూచించడంతో వేగంగా దూసుకెళ్తున్నారు. డ్రైవర్లు మద్యం మత్తులో జోగుతూ అతివేగంగా రహదారులపై ప్రయాణిస్తుండటతో ఏ క్షణంలో ఎలాంటి ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని ద్విచక్ర వాహనచోదకులు, పాదచారులు భయాందోళన చెందుతున్నారు.

కనిపించని తనిఖీలు

హంటర్ రోడ్డుపై పోలీసులు డ్రైవర్లను డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టకపోవడంతో మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నారు. రవాణా, పోలీసు అధికారులు ఇప్పటికైనా లారీల రాకపోకల పై నిఘా పెట్టడంతోపాటు తరచూ తనిఖీలు చేపట్టాలని, రోడ్డుపై అతివేగానికి కళ్లెం వేయాలని వా హనచోదకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రహదారులపై వాయువేగంగా..

వరంగల్-ఖమ్మం రహదారిపై అతివేగంగా రేగడి మట్టి టిప్పర్లు ప్రయాణిస్తున్నాయి. ఎక్కువ ట్రిప్పులు చేయాలని ఓవర్ లోడుతో డ్రైవర్లు వాహనాలను పరుగులు పెట్టిస్తున్నారు. వేగం తగ్గించకుండా వెళ్లడంతో టిప్పర్ అదుపు తప్పి వాహనచోదకుల ప్రాణాలు తీస్తున్నాయి. మట్టిని తరలించే లారీలు, టిప్పర్లపై పగలు, రాత్రి ఆర్టీఏ, పోలీస్ అధికారులు దృష్టిసారించి డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- ఇటీవల భద్రకాళి చెరువు నుంచి బయల్దేరిన ఓ టిప్పర్ వరంగల్ హంటర్ రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి వద్ద నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లికి చెందిన వాహనచోదకుడైన వెంకటేశ్వర్లును బలంగా ఢీకొట్టడంతో అక్కడిక్కడే దుర్మరణం చెందాడు.
- ఇటీవల ఆర్టీఏ జంక్షన్ వద్ద ఉదయాన్నే వాకింగ్ చేస్తూ ఇంటికి వెళ్తున్న ఓ వ్యక్తిని బలంగా టిప్పర్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.
- వరంగల్ ఉర్సు గుట్ట వద్ద పది రోజుల క్రితం వాహనచోదకుడిని టిప్పర్ వేగంగా ఢీకొట్టడంతో వాహనంపై నుంచి రోడ్డు మీద పడి తలకు బలమైన గాయాలయ్యాయి.
- హన్మకొండ హంటర్ రోడ్డు ప్రకృతి చికిత్సాలయం సమీపంలో సతీష్‌రెడ్డి అనే వాహనచోదకుడిని ఆదివారం సాయంత్రం రేగడి టిప్పర్ ఢీకొట్టింది. దీంతో వాహనం నుజ్జునుజ్జు కాగా స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

వేగ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం

రహదారులపై అతివేగంగా వెళ్తున్న టిప్పర్లపై జరిమానాలు విధిస్తున్నాం. టిప్పర్ల వేగంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. వాటి వేగానికి కళ్లెం వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. డ్రైవర్లు మద్యం తాగి నడపకుండా తరుచూ డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేపడతున్నాం.

– శోభన్‌బాబు ఇన్‌చార్జ్ ఆర్టీఓ వరంగల్

విద్య కాషాయీకరణను వ్యతిరేకించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు



జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పీడీఎస్‌యూ నాయకులు, న్యూడెమోక్రసీ బాధ్యులు

కేయూ క్యాంపస్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విద్య కాషాయీకరణను వ్యతిరేకించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్ వద్ద జార్జిరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మార్నింగ్ వాక్, ర్యాలీని ప్రారంభించారు. ఈర్యాలీ రెండో గేట్ నుంచి మొదటి గేట్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం 2020ను వ్యతిరే కించాలన్నారు. యూజీసీ నూతన ముసాయిదాతో యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి దెబ్బతీస్తుందని దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, జిల్లా కోశాధికారి పవన్, బాధ్యులు గణేష్, రాకేష్, అనిల్, రితీష్, సాయితేజ పాల్గొన్నారు. తొలుత జార్జిరెడ్డి చిత్రపటం మౌనం పాటించారు.

'నియంతృత్వాన్ని మరిపిస్తున్న మోదీ పాలన'

వరంగల్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బ్రిటీష్ పాలకుల పాలనను మరిపిస్తున్నదని జనరల్ డయ్యర్ తరహాలో నియంతృత్వాన్ని ప్రదరిస్తోందని భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్‌బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జలియన్ వాలాబాగ్ అమరవీరులను స్మరించుకుంటూ స్మారక స్తూప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం



కాజీపేట రూరల్ : పెంతెకోస్తు చర్చిలో జరిగిన మట్టల ఆదివారంలో పాల్గొన్న క్రైస్తవులు



హసన్‌పర్తి : వంగపహాడ్‌లో ..

కాజీపేట రూరల్ : పట్టణంలో పలు క్రైస్తవ మందిరాల్లో మట్టల ఆదివారం పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పలు చర్చిల్లో దైవజనులు, పాస్టర్లు మట్టల ఆదివారం ప్రాముఖ్యతను, ఏసుక్రీస్తు బోధనలు వివరించారు. దర్గా కాజీపేటలోని షూలమ్మితి పెంతెకోస్తు ప్రార్థన మందిరంలో డాక్టర్ దామెర ప్రసాద్, సుష్మ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం నిర్వహించారు.

హసన్‌పర్తి : భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం నిర్వహించారు. మండలంలోని హసన్‌పర్తి, భీమారం, వంగపహాడ్, పెగడపల్లి, ముచ్చర్ల, నాగారం, కోమటిపల్లి, దేవన్నపేట, అన్నాసాగరం, మడిపల్లి, సీతంపేట, సిద్దాపురం, అర్వపల్లి గ్రామాల్లో జరిగింది.

పరామర్శ



హన్మకొండ : బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డిని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. యాదవరెడ్డి తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వెలిశాలలో ఈ నెల 12న మృతి చెందింది. ఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేశ్, ఆయా సంస్థల మాజీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, ఏపూరి సోమన్న, బీఆర్ఎస్ నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, రాంబాబు, చిరంజీవి, రజనీకాంత్, వెంకన్న, ప్రశాంత్, రామ్మూర్తి, తదితరులు పరామర్శించారు.

బలహీనవర్గాల రిజర్వేషన్ల ప్రదాత మండల్

- బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ తిరునహరిశేషు



బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తిరునహరిశేషు

కేయూ క్యాంపస్: బలహీనవర్గాల రిజర్వేషన్ల ప్రదాత బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరిశేషు అన్నారు. ఆదివారం కేయూ క్రాస్ రోడ్డులో నిర్వహించిన బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల్ కమిషన్ సిఫారసుల మేరకే కేంద్రప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందన్నారు. తొలుత బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జాక్ బాధ్యులు చిన్నాల యశ్వంత్‌యాదవ్, సతీష్, వేణుచారి, రాము, వినయ్, చారి, డాక్టర్ శ్రావణ్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'అంబేడ్కర్ అభయహస్తం' అమలు చేయాలి



కాజీపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రకటించాలని దళిత, గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లికొండ వీరేందర్ డిమాండ్ చేశారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో ఆది వారం అంబేద్కర్ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను సంఘం నాయకులు ఆవిష్కరించారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకం కింద దళిత, గిరిజన యువతకు స్వయం ఉపాధి పథకం కింద రూ.12 లక్షల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

భద్రకాళి మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక



హన్మకొండ చౌరస్తా: భద్రకాళి మున్నూరుకాపు పరపతి సంఘం మూడో సర్వసభ్య సమావేశం యాదవనగర్ పెట్రోల్‌పంప్ సమీపంలోని తోట వీరస్వామి కన్వెన్షన్‌హాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోతురాజు తిరుమల్‌రావు, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల రాజు, కోశాధికారిగా గాండ్ల మమత, ఉపాధ్యక్షులుగా గాండ్ల సంతోష్, తుల రాజు, సహాయ కార్యదర్శులుగా బొల్లం అమరావతి, అనుమాల భాస్కర్, ప్రచార కార్యదర్శిగా లక్కాకుల గోపి, మరికొంత మందిని డైరెక్టర్లు ఎన్నికైన నట్లు తిరమల్‌రావు తెలిపారు. ముందుగా గత రెండు విద్యా సంవత్సరాల్లో పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్నూరుకాపు విద్యార్థినులకు నగదు పురస్కారం, జ్ఞాపికలు సత్కరించారు. ఇటీవల గ్రూప్-1 అధికారిగా ఉద్యోగాన్ని సాధించిన తోట దామోదర్ కూతురు సోనిని కార్యవర్గం ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

స్నేహనగర్ అభివృద్ధి కమిటీ ఎన్నిక



హన్మకొండ : హనుమకొండలోని స్నేహనగర్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం స్నేహనగర్‌లో కాలనీ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో కాలనీ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందేరావు నర్సింహారావు (చిన్న), ప్రధాన కార్యదర్శిగా ధర్మ తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బట్టు శశికాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా గండి రంజిత్, కోశాధికారిగా టి.రామబ్రహ్మం ఎన్నికయ్యారు. అదే విధంగా స్నే హనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కాటుక బాలరాజు, ఉపాధ్యక్షుడిగా గుండా వాసుదేవ్, ప్రధాన కార్యదర్శిగా కేతిడి నరసింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా లోకు శ్రీకాంత్, కోశాధికారిగా మంగు నవీన్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా దేవీలాల్, కుమారస్వామి, కూచన వెంకటనారాయణ వ్యవహరించారు.

దర్గా శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలి



కాజీపేట రూరల్ : కాజీపేట బంధం చెరువు వెనకాలలోని దర్గా శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని, రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, పందులు, కుక్కల బారి నుంచి ప్రజలను రక్షించాలని సీపీఎం కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, తొట్టె మల్లేషం, జంపాల రమేష్ డిమాండ్ చేశారు. 49వ డివిజన్ బంధం చెరువు శ్మశాన వాటికను ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు.

దేశంలో గాడ్సే పాలన కొనసాగుతోంది

- ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

హసన్‌పర్తి : దేశంలో గాడ్సే పాలన కొనసాగుతోందని, ఇది చాలా ప్రమాదకరమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 56వ డివిజన్ జవహర్‌కాలనీలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాపు, అంబేడ్కర్‌ను గౌరవించడానికి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ సునీల్‌కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడు వెంకట్రామ్ నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కే.ఆర్.దిలీప్‌రాజ్, శివరాంప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మడికొండ: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే నాగారాజు అన్నారు. ఆదివారం కాజీపేట మండలం టెకులగూడెం గ్రామంలో ఐకేపీ సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర అయిల్ సీడ్ కార్పొషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

న్యూశాయంపేటలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



కాజీపేట అర్బన్ : యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కాజీపేట అర్బన్ : మండలంలోని న్యూశాయంపేటలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ఘనంగా నిర్వహించారు. యాత్రలో ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అంబేడ్కరచించిన రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

మేదరుల భవనానికి 250 గజాలు కేటాయిస్తా

హన్మకొండ చౌరస్తా: మేదరి కులస్తులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వ పక్షాన 250 గజాల స్థలం కేటాయించేలా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. మేదరి (మహేంద్ర) ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ రెడ్డి కాలనీలోని శారదా గార్డెన్‌లో మేదరి కుల మెగా వివాహ పరిచయ వేదిక నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 50 వేల మందికి పెళ్లిళ్లు చేయడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సరిత, ఉపేందర్, రాజేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను అవమానించిన ఘనత కాంగ్రెస్‌దే

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి



హన్మకొండ : అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



వరంగల్ : కాశిబుగ్గలో అంబేడ్కర్ విగ్రహాన్ని పాలతో శుభ్రం చేస్తున్న నాయకులు

హన్మకొండ : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహాన్ని బీజేపీ నాయకులు శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు కాంగ్రెస్ రాజ్యాంగ విరుద్ధమైన పనులకు నిరసనగా అంబేడ్కర్ రాజీనామా చేస్తే అంబేడ్కర్ లేకపోతే మంత్రివర్గానికి వచ్చే నష్టమేమి లేదనీ నెహ్రూ అన్నారని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ అంబేడ్కర్‌ను గౌరవించి భారతరత్న ఇచ్చిందన్నారు. బీజేపీ అంబేడ్కర్ జయతి ఉత్సవాల జిల్లా కన్వీనర్ సంద్ర మధు, నాయకులు మాలోతు నానునాయక్, నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, ఎండీ చాంద్ పాషా, రఘుపతి, గంధసిరి శ్రీకాంత్, ఆడెపు రాజు, తిరుపతి రెడ్డి, మహేష్, శివ, దివ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బీజేపీ నేతలు

వరంగల్ : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్వర్యంలో నేతలు శుద్ధి చేశారు. ఆదివారం కాశిబుగ్గ జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కాశిబుగ్గ జంక్షన్‌లోని విగ్రహానికి పాలతో శుద్ధి చేసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సాంబమూర్తి, మార్టిన్‌లూథర్, రాజు, బాబురావు, వీరస్వామి, దయాకర్, విజయ్, ప్రవీణ్, ఆరోగ్యం, నవీన్, కుసుమ సతీష్, రత్నం సతీష్‌షా, వెంకటరమణ, హరిశంకర్, రఘునారెడ్డి, కుమార్, పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- మాజీ మంత్రి దయాకర్‌రావు



మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

హసన్‌పర్తి: శాసన సభకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 100 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని మాజీ మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతయానికి 1వ, 2వ డివిజన్ కార్యకర్త సమావేశం ఆదివారం జరిగింది. మాజీ మంత్రి స్వగృహంలో జరిగింది.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో దయాకర్‌రావు మాట్లాడారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం ప్రతి కార్యకర్తల కష్టపడాలని పిలుపునిచ్చారు. అమలు కానీ వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. రైతు బంధువు ఎగ్గొట్టిన కాంగ్రెస్ పార్టీని రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు.కేసీఆర్ భూముల రేట్లు పెంచి అభివృద్ధి చేస్తే రేవంత్‌రెడ్డి మాత్రం రేట్లు పడిపోయేలా చేసి రాష్ట్రాన్ని నాశనం చేశాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజునాయక్, ఇండ్ల నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, గనిపాక విజయ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గీతం ఆడియో ఆవిష్కరణ



ఆడియో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంపశయ్య నవీన్

విద్యారణ్యపురి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సమాజ కవి, ప్రజాకళాకారుడు డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు రచించి స్వరపర్చిన గీతం ఆడియోను రూపొందించగా ఈ ఆడియోను హనుమకొండలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్‌పై వల్లంపట్ల రచించిన గీతాన్ని ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్స్ ద్వారా సంగీతం సమకూర్చి విడుదల చేయటం వినూత్న ప్రయోగంగా ఆయన అభివర్ణించారు. ఈపాట సామాజిక మాధ్యమం ద్వారా అశేష జనానికి చేరి విశేష ప్రజాధరణ పొందుతుందనటంలో సందేహం లేదన్నారు. ఏఐ ద్వారా సంగీతం సమకూర్చిన తిమిశ్‌రాజ్‌ను ఆయన అభినందించారు. వల్లంపట్ల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈ పాట తనకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో వల్లంపట్ల ఆర్ట్స్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి వల్లంపట్ల శ్యాంసుందర్, డి శశికిరణ్, సంగీత సమకూర్చిన తమిశ్‌రాజ్, సామాజిక కార్యకర్త నల్లమారి రమేష్, మేడి సురేష్ పాల్గొన్నారు.